ది కృష్ణాజిల్లా లారీ ఓనర్సు అసోసియేషన్
సర్వసభ్య సమావేశము
ది 7-2-75 శుక్రవారం సాయంత్రం 3 గం॥కు విజయవాడ గాంధీనగరంలోని శ్రీ వె॥ హనుమంతరాయ గ్రంథాలయంలో
లారీ యజమానులకు ఎదురుగుచున్న విషయములపై తర్కించి తగు నిర్ణయములు గైకొనబడును. కావున లారీ యజమానులందరూ తప్పక హాజరు కాగోరుచున్నాము
లారీ స్టాండు, విజయవాడ-1
ఫోను : 77742 & 61230
కడియాల సాంబశివరావు, జనరల్ సెక్రటరీ

VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

ఫిబ్రవరి 5

గోనెము పొదుపు
లక్షలాదులు సుపయోగించు
ఉత్తమ పంజాబ్ గూడు పంధ్రపొడి
సమ్మోహనమైన ఆయుర్వేద ఔషధములు
అర్థమంత్రిక్ నరముల బలవృద్ధి టానిక్
జీ జీ లూనా ఆరోగ్యమును వృద్ధిపరచును
పుంగామలకా తైలము
మీ స్టాకిస్టులుగా ఉండుట మీ కిష్టమేనా?

సంపుటి 24 సంచిక 297 | విజయవాడ 5—2—75 బుధవారం | 4 పేజీలు 25 పైసలు

పాఠ్యపుస్తకాల పంపిణీలో లోపాలు

సభాకమిటీచే దర్యాప్తుకు స్పీకర్ అంగీకారం

హైదరాబాద్, ఫిబ్రవరి 4

జాతీయ పుస్తకాల సంపిణీలో అవకతవకలు జరిగినట్లు సబ్ కమిటీ నియమించి విషయాన్ని పరిశీలిస్తానని స్పీకర్ శ్రీ దశరథ రామిరెడ్డి నేడు శాసనసభలో హామీనిచ్చారు.

ఇంటర్మీడియేట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను సరఫరా చేయటంలో జరుగుతున్న జాప్యం, పట్ల ప్రతిపక్ష సభ్యులు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ మొత్తం వ్యవహారం గందరగోళంగా వున్నదని సభ్యులన్నారు.

పాఠ్యపుస్తకాల సరఫరాలో జాప్యం జరుగుతున్నందున విద్యా మంత్రి శ్రీయుతులు. వి. కృష్ణారావును ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఏప్రిల్‌లో పరీక్షలకు హాజరు కావలసివుండగా ఇంతవరకు మేరకు ఇంగ్లీషు పుస్తకాలు లభ్యం కాలేదని సభ్యులన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యతను అసమర్థతను ఆసరాగా తీసుకుని కొందరు వ్యాపారస్తులు అక్రమంగా పుస్తకాలను దాచిపెడుతూ, ఆ పుస్తకాలను నల్లబజారులో అమ్మి లాభాలు గడిస్తున్నారని శ్రీ రామారావు ప్రకటించారు.

విద్యాశాఖపై ఆరోపణలపై కాసేపట్లో చర్చ

మంత్రి వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 4

విద్యాశాఖలో కొనసాగుతోన్న అవినీతికి పాల్పడినట్లు రుజువు చేయగలిగితే అట్టి వారికి, రాజీనామా చేస్తానని విద్యాశాఖమంత్రి శ్రీ సుబ్బలక్ష్మీనరసింహారావు నేడు శాసనమండలిలో విద్యాశాఖపై జరిగిన ఆరోపణలకు సమాధానంగా అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పొందిన ప్రైవేట్ విద్యాసంస్థలకు అనుమతి నిచ్చిన శాసనమండలి అనుమతికి ప్రవేశపెడుతూ బిల్లు ఉద్దేశాన్ని వివరిస్తున్న సందర్భంగా కొంతమంది సభ్యుల మధ్యలో జరిగిన చర్చకు సమాధానం చెప్పగా మంత్రి పై విధంగా సమాధానమిచ్చారు.

శ్రీ వి. పి. రామకృష్ణారావు ప్రతిపక్ష సభ్యుల తీవ్రంగా విమర్శించారు.

ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం విద్యార్థులు ఏప్రిల్‌లో పరీక్షలకు హాజరు కావలసివుండగా ఇంగ్లీషు పుస్తకాలు లభ్యం కాలేదని సభ్యులన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యతను అసమర్థతను ఆసరాగా తీసుకుని కొందరు వ్యాపారస్తులు అక్రమంగా పుస్తకాలను దాచిపెడుతూ, ఆ పుస్తకాలను నల్లబజారులో అమ్మి లాభాలు గడిస్తున్నారని శ్రీ రామారావు ప్రకటించారు.

టెక్స్‌బుక్ ప్రెస్‌లో అగ్నిప్రమాదం

హైదరాబాద్, ఫిబ్రవరి 4

రాష్ట్ర ప్రభుత్వ టెక్స్‌బుక్ ప్రెస్ అవరణలో నేటి తెల్లవారుజామున అగ్నిప్రమాదం సంభవించింది.

పాఠశాలలకు పంపిణీకి సిద్ధంగా ఉన్న చోట అగ్నిప్రమాదం జరిగిందని ప్రెస్ డైరెక్టర్ తెలిపారు

నష్టం అంచనాలు తీస్తున్నారని సీనియర్ డిప్యూటీ డైరెక్టర్ ప్రమాద కారణంపై దర్యాప్తు కూడా ప్రారంభించారని ఆయన తెలిపారు.

ప్రెస్‌కు మాత్రం ఎలాంటి నష్టం జరగ లేదనీ, అది మామూలుగానే పనిచేస్తున్నదని ఆయన అన్నారు.

దాదాపు 3 లక్షల విలువగల పాఠ్యపుస్తకాలు అగ్నిప్రమాదంలో తగలబడి పోయినట్లు ప్రెస్ వర్గాల ద్వారా తెలుస్తున్నదని యు ఎన్. ఐ కోగట్టా.

గ్రాట్యుటీ లెక్కలపై వివరణ

రాజీనామాలు ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 4

కార్మికులకు గ్రాట్యుటీ నిర్ణయించే విషయంలో రెండు ప్రధాన అంశాలను వివరించవలసిందిగా కేంద్ర కార్మిక మంత్రిత్వశాఖను జాతీయ ప్రతిపక్షాలు కోరాలని కోరింది.

గ్రాట్యుటీని లెక్కకట్టేటప్పుడు సంవత్సరానికి 15 రోజుల వేతనం చొప్పున లెక్కకట్టాలన్న అర్హతను తీసుకురావడం కేంద్రం తెలియజేసిందనికొందరుయజమానులనెవరి నమిచేసిరోజులు 26 రోజులుగానే తీసుకుని, సంవత్సరానికి 13 రోజుల వేతనం చొప్పున మాత్రమే లెక్కకడుతున్నారనీ ఐ. యన్. టి యు. సి ప్రధాన కార్యదర్శి శ్రీ శ్రీ రామానుజం నేడు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

కనుక్కుయిన్ పక్షీయ అంటే, ఉద్యోగం లో నియమించినప్పటినుండీ, పదవీ విరమణ పొందేటప్పటి వరకు ఉద్యోగ కాలంగా తీసుకోవాలనీ, ప్రతి సంవత్సరం ఉద్యోగంలోకి లెక్కించాలనీ, కంపెనీగా పుండా, లేదా ఆపి అంగాన్ని వసూలించడమనేవి అవశ్యకతకేదని కేంద్రం వివరించిందట్లు ఆయన తెలిపారు.

పై వివరణలు రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం పంపిందనీ, వాటిమీద యజమానులు, ట్రేడ్‌యూనియన్ సంస్థలు ఆ వివరణలను తెప్పించుకోవలసిందిగా రామానుజం తెలిపారు. పై వివరణలను అమోదించి, యజమానులు కూడా మేరకు కార్మికులకు గ్రాట్యుటీ అమలుపరచిందిగాను ఆయన కోరారు.

విద్యాశాఖ అధికారుల సమావేశం

మంత్రి వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 4

విద్యాశాఖలో కొనసాగుతోన్న అవినీతికి పాల్పడినట్లు రుజువు చేయగలిగితే అట్టి వారికి, రాజీనామా చేస్తానని విద్యాశాఖమంత్రి శ్రీ సుబ్బలక్ష్మీనరసింహారావు నేడు శాసనమండలిలో విద్యాశాఖపై జరిగిన ఆరోపణలకు సమాధానంగా అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పొందిన ప్రైవేట్ విద్యాసంస్థలకు అనుమతి నిచ్చిన శాసనమండలి అనుమతికి ప్రవేశపెడుతూ బిల్లు ఉద్దేశాన్ని వివరిస్తున్న సందర్భంగా కొంతమంది సభ్యుల మధ్యలో జరిగిన చర్చకు సమాధానం చెప్పగా మంత్రి పై విధంగా సమాధానమిచ్చారు.

శ్రీ వి. పి. రామకృష్ణారావు విద్యాశాఖ మద్దతిస్తూ, రాసిన లేఖను అందులో అరోపించిన విషయాలను ప్రస్తావిస్తూ "పూర్తి మాట్లాడుతూ తప్పు చేయాలంటే" అన్నారు.

ఉపాధ్యాయులను, అక్రమంగా అక్రమ చేస్తున్నారన్న ఆరోపణను రుజువు చేయడానికి సభ కమిటీని నియమించి చేస్తే తాను దుకు సిద్ధమేనని వి. పి. రామకృష్ణారావు, కొల్లూరి కోటేశ్వరరావు అన్నారు.

"పెద్దగా తదుపరిచేస్తున్న పాఠ్యపుస్తకాల పరకు విద్యాశాఖ అభివృద్ధికి నేను కృషి చేస్తాను. దానికి నీతాను దగ్గరసహకారం కావాలి. "అని మంత్రి శ్రీ సుబ్బలక్ష్మి నరసింహారావు అన్నారు. బిల్లుపై తర్కలో శ్రీ ఎం. సి. మాణిక్యరావు పాల్గొని బిల్లును బలపరచారు.

సెలక్షన్ గ్రేడులు

1970 లో తెలంగాణా ప్రాంతంలో ప్రభుత్వ స్కూళ్ళల్లోని 113 మంది హెడ్ మాస్టర్లకు, 1974 లో జిల్లా పరిషత్ హైస్కూళ్ళకు చెందిన 167 మంది హెడ్ మాస్టర్లకు 67 ఎయిడెడ్ స్కూళ్ళ హెడ్ మాస్టర్లకు సెలెక్షన్ గ్రేడులు ఇవ్వబడ్డాయని విద్యామంత్రి తెలిపారు.

ప్రభుత్వ నిర్ణయం మేరకు 3 శాతం వర్మనెంటు ఉద్యోగాలను అప్‌గ్రేడ్ చేయవలసివున్నదనీ, తెలంగాణా, ఆంధ్రప్రదేశ ప్రాంతాల్లోను సెలెక్షన్‌గ్రేడ్ ఉద్యోగాల సృష్టికి ఉత్తరువులివ్వబడ్డాయన్నారు.

ప్రత్యేక బాకుగా నెల్లూరు జిల్లా

నెల్లూరు, ఫిబ్రవరి 4

ఆహారధాన్యాల సరఫరాకు సంబంధించి నెల్లూరు జిల్లాను ప్రత్యేక బాకుగా పరిగణిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది కేంద్ర ఉత్తరువు వచ్చే మూడు నెలలపాటు అమలులోవుంటుందని జిల్లా కలెక్టర్ శ్రీ రాజు నేడిక్కడ పత్రికాప్రకటనలో వెల్లడించారు.

"స్పెషల్ పర్మిట్ పుంటే తప్ప ఈ మూడు మాసాల కాలంలో జిల్లానుంచి ఇతర ప్రాంతాలకు ఆహార ధాన్యాలను తరలించరాదని ఆయన అన్నారు.

ఒంగోలు, నెల్లూరు జిల్లాల మధ్య చెక్ పోస్టుల ఏర్పాటుకు తర్కలు తీసుకుంటున్నామన్నారు.



విజయవాడ మహా ప్రదర్శనలో అగ్రభాగాన నడిచిన జనసేవాదళ్ వాలంటీర్లు

ముఖ్యమంత్రిపై హక్కుల తీర్మానానికి అనుమతి నిరాకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 4

నెల్లూ కమిటీకి నివేదించినవంగాలపై నెల్లూరు అర్జీనెస్సులు జారీచేయటంద్వారా ముఖ్యమంత్రి శ్రీ నెంగళరావు పదవహక్కులను ఉల్లంఘించారంటూ ప్రతిపక్షసభ్యులు ప్రవేశపెట్టిన హక్కుల తీర్మానానికి స్పీకర్ శ్రీ దశరథరామిరెడ్డి అనుమతి నిరాకరించారు.

ఆంధ్రప్రదేశ్ ట్రాండ్ రెవెన్యూ (అనధికార మాగాణిపన్ను అంతకు) బిల్లు అంతర్జప్రదేశ్ రాజ్యాల సంబంధ (ప్రత్యేక అంతకు) బిల్లుకు సెలెక్టుకమిటీ ముందు వున్న తరుణంలోనే ప్రభుత్వం నెల్లూ అర్జీ నెస్సులు జారీచేసిందని ప్రతిపక్ష సభ్యులు అన్నారు.

హక్కుల తీర్మానంపై రూలింగ్‌ఇస్తూ ప్రత్యేకమైన అనివార్య పరిస్థితులలోనే అర్జీ నెస్సులు జారీ చేయాలని స్పీకర్ అన్నారు. తరచుగా అర్జీ నెస్సు జారీచేయటం మంచి పార్లమెంటరీ సంప్రదాయాలు అలవర్చడికి దోహదకారి కాదని స్పీకర్ చెప్పారు.

శ్రీ ఎం శ్రీరాములు మరో 10 మంది సభ్యులు హక్కుల తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

ఈ అర్జీనెస్సులను జారీచేయడానికి నిషేధం శాసనాధికారాలకు రాజ్యాంగ రీత్యా లేదని శ్రీ దశరథ రామిరెడ్డి అన్నారు.

జూమామసీద్ ప్రాంతంలో తిరిగి కర్ఫ్యూ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

నేటి ఉదయం రెండు గంటల నిరాటంకం అనంతరం ఢిల్లీలో జామామసీద్ ప్రాంతంలో తిరిగి కర్ఫ్యూ విధించారు.

"జనసేవాదళ్ శిక్షణ ప్రజలకు అంతరాయం కలిగించదు"

మంత్రి శ్రీ కృష్ణమూర్తి వాయుడు ప్రకటన

హైదరాబాదు, ఫిబ్రవరి 4, మహానగరం నిర్వహణకు, ఫిబ్రవరి 3 వ తేదీన ప్రదర్శనకు జనసేవాదళ్ శిక్షణ శిబిరాలను నిర్వహించింది. దాని అక్కడ లాఠీశిక్షణ, డ్రిల్, తమపార్టీకి సంబంధించిన సిద్ధాంత పరమైన శిక్షణ ఇచ్చారు. రాష్ట్రంలోని కొంతి కామన ప్రజలకు శిక్షణ ఇవ్వడం అందోళన కలిగిస్తోందని చెప్పడంతో మ్రాణ సరికాదు

కమ్యూనిస్టుపార్టీ వాలంటీర్ల శిక్షణను ఇంతటితో ముగించే లేదు. ఇకముందు కూడా కొనసాగిస్తామని ఇటీవల జరిగిన జారీ పార్టీ మహాసభ తీర్మానం ద్వారా తెలుస్తోంది. దీనికి మంత్రి జవాబు చెప్పాలని జనసంఘ్ నాయకులు యజ్ఞనారాయణ విష్ణుప్రసాద్ కోరారు

సభ్యులలో పద్మిన జార్తులపైన, పార్టీ తీర్మానాలపైన ప్రభుత్వం ప్రకటన చెయ్యవలసిన అవసరం లేదు. ఇకముందు శిక్షణ కొనసాగినందువల్ల శాంతికి భంగం వాటిలితే, అప్పుడు ప్రభుత్వం తగిన చర్య తీసుకోవడానికి అవకాశం వుందని శ్రీకృష్ణమూర్తి నాయుడు జవాబుచెప్పారు.

మలక్కా జలసంధి రవాణాపై ఒప్పందం

జకార్తా, ఫిబ్రవరి 4

మలక్కా జలసంధిలో రవాణాను క్రమబద్ధం చేసే ఒప్పందంపై ఇండోనేషియా, మలేషియా, సింగపూర్‌లు సంతకాలు చేయవచ్చును.

మూడు దేశాల విదేశాంగ మంత్రులు ఫిబ్రవరి 17 వ తేదీన సింగపూర్‌లో సమావేశ మయినప్పుడు ఒప్పందంపై సంతకాలు చేస్తారని విదేశాంగ మంత్రి అదం మాలిక్ అన్నారు.

1,25,000 పదాలు

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, ఫిబ్రవరి 4

భారత కమ్యూనిస్టు పార్టీ నవద మహాసభ సందర్భంగా భవానీపేట నగరంలో వెలాబట్టిన ప్రత్యేక అంతర్జాతీయ, జాతీయ పెలిక్స్, టెలిగ్రామ్‌ల ద్వారా ఒక లక్ష 25 వేల పదాలు వచ్చినట్టాయి.

దీనికోసంగా ఏ. టి. ఐ., యు. యన్. ఐ వార్తాసంస్థలు తమ స్వంత టెలిప్రింటర్స్‌ద్వారా వేలాది పదాల వార్తలు పంపాయి. అంతేగాక స్థానికదినపత్రికలు వేలాది పదాల వార్తలను ప్రచురించాయి

11 మంది విదేశీ, 41 మంది ఇతర పత్రికల విలేకరులు మహాసభ వార్తలను పంపారు. వీరుగాక కమ్యూనిస్టు పార్టీకి చెందిన పత్రికా విలేకరులుకూడా వార్తలు పంపారు.

అండన్, ఫిబ్రవరి 3

వాషింగ్టన్‌లో అధ్యక్షుడు ఫోర్డుతో చర్చల అనంతరం బ్రిటన్ ప్రధాని విల్సన్ నిన్న ఇక్కడికి తిరిగివచ్చారు.

విజయవాడలో ప్రమాదాల నివారణకు

సిటీబస్సుల జాతీయకరణే ఏకైక పరిష్కారం

శాసనమండలిలో మంత్రి స్పష్టీకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 4

విజయవాడలో రోడ్డు ప్రమాదాల నివారణకు సిటీ బస్సుల జాతీయకరణే ఏకైక పరిష్కార మార్గమని ముఖ్యమంత్రి తన తరపున మరి తరఫున సిటీ పాలనాశాఖమంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు నేడు శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు

కమ్యూనిస్టుసభ్య నాయకులు శ్రీ పై. వి. కృష్ణారావు ప్రశ్నకు జవాబుగా మంత్రి పైవిధంగా అన్నారు

రోడ్డులు, ఫుట్‌పాత్‌లు సరిగా లేకపోవడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి. సిటీ బస్సులను వేగంగా నడిపించే డ్రైవర్లను అరెస్టు చేయడానికి పోలీసు సూపర్వైజరులకు అధికారాలు కూడా ఇచ్చాం

ట్రాఫిక్ పోలీసుల సంఖ్యను పెంచడానికి, సైడు ప్రేక్షకుల, సిగ్నల్స్ ఏర్పాటు చేయడానికి ఉద్యమం తీసుకుంటున్నాం. అయినప్పటికీ ప్రమాదాల నివారణకు సిటీ బస్సుల జాతీయకరణ తప్ప వేరే మార్గంలేదని మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు తెలిపారు. బస్సుల జాతీయకరణకు నిర్దిష్ట మైన పథకం రూపొందించి కాని కాలాన్ని కాని చెప్పలేకపోయారు.

ప్రమాదాలు నివారించడానికి అవసరమైన చర్యలను చేపట్టేందుకు సభాసంఘం కొంతమంది అధికారులతో జిల్లా ట్రాఫిక్ సలహాకమిటీని నియమించినట్లు చెప్పారు

రు 24900 జనాభా కలిగిన సిటీ ట్రాఫిక్ పై ఒక రోడ్డును ఏర్పాటుచేసింది. 1973 లో విజయవాడలో 21 జనం ప్రమాదాలు 51 జారీ ప్రమాదాలు సంభవించాయని 3 ప్రమాదాల్లో 37 మంది మరణించారని మంత్రి చెప్పారు.

పంచాయితీరాజ్ చట్టానికి సవరణలు

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 4

పంచాయితీరాజ్ చట్టానికి సవరణలు ఆమోదించటానికి అవసరమైతే ప్రత్యేక శాసనసభ సమావేశాన్ని ఏర్పాటుచేయటం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ నెంగళరావు నేడు శాసనసభలో ప్రకటించారు.

శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో జోక్యం చేసుకుంటూ అవసరమైతే కొత్త చట్టాన్ని సభ ఆమోదించేందుకు జాయింట్ సెలెక్టు కమిటీకి నివేదించటం జరుగుతుందన్నారు.

అంతకుముందు శ్రీ జైపాల్‌రెడ్డి ప్రశ్నకు పంచాయితీరాజ్ మంత్రి శ్రీ లక్ష్మణ దాసు సమాధానమిస్తూ బిల్లు ఆమోదించిన తర్వాతనే పంచాయితీరాజ్ సంస్థలకు ఎన్నికలు జరుగుతాయని అన్నారు

ప్రస్తుత సమావేశ కాలంలోనే బిల్లును తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని శ్రీ లక్ష్మణదాసు తెలిపారు.

పంచాయితీ సంస్థలకు యిపారి జరిగే ఎన్నికలు మాత్రం తప్పక అధికారికంగానే జరుగుతాయని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రస్తుత సంస్థల పదవి కాలం ముగియగానే ఎన్నికలు జరిగే అవకాశం లేదు కాబట్టి అవధి కాలాన్ని పొడిగిస్తామని హామీ ఇవ్వాలనే కొందరి సభ్యుల కోర్కెలను ముఖ్యమంత్రి తిరస్కరించారు. అప్పటి పరిస్థితినిబట్టి తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

శ్రీయుతులు తుమ్మలపాలెం ప్రశ్నకు లక్ష్మణ దాసు సమాధానమిస్తూ పంచాయితీ చట్టానికి సవరణ ప్రతిపాదించే నిమిత్తం కేంద్రం త్రిసభ్య కమిటీని నియమించిందని ఆ కమిటీ ఇంకా నివేదికను సమర్పించలేదని చెప్పారు.

ప్రస్తుత సంస్థల పదవి కాలం ముగియగానే రద్దుచేసి, ప్రైవేట్ అధికారులను నియమిస్తామనే వదంతులు వున్నాయని సభ్యులు కొందరు అనగా ఆ వదంతులను నమ్మవద్దని మంత్రి కోరారు.

ఘర్షణ చెలరేగే ప్రమాదం

వాల్డీమ్ హెచ్చరిక

వీయెన్ (వెస్టిండీస్), ఫిబ్రవరి 4

అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలమధ్య తీవ్రమైన ఘర్షణ చెలరేగే ప్రమాదం ఉన్నదని ఐ.రా.సం ప్రధానకార్యదర్శి కర్ట్ వాల్డీమ్ నేడిక్కడ హెచ్చరించారు.

వీయెన్ యూనివర్సిటీ అందచేసిన గౌరవ డాక్టరేటును స్వీకరిస్తూ అయన పై విధంగా అన్నారు.

మార్చిలో మంగళగిరి టైర్లఫ్యాక్టరీ నిర్మాణం ప్రారంభం:

శాసనసభలో పరిశ్రమల మంత్రి శ్రీ బసిరెడ్డి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 4

గుంటూరుజిల్లా మంగళగిరివద్ద పెద్దట్యూబుల కర్మాగారం నిర్మాణంనకు 1975 మార్చిలో ప్రారంభం కానుందని ఐ.ఎన్.టి.యు.సి నాయకుడు శ్రీ బసిరెడ్డి నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

కమ్యూనిస్టుసభ్యులు శ్రీ యం. నాగిరెడ్డి ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఈ ఫ్యాక్టరీకి సాంకేతిక సహకారం కొరకు ఏ. ఇ. ఎ. టి. కంపెనీతో ఒప్పందంకుదర్చడం జరిగిందనీ, ఇప్పుడు డచ్‌లెన్ కంపెనీతో సాన్నిహిత్యం కుదిరిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి అండన్ వెళ్లి ఒప్పందంపై సంతకంచేశారనిచెప్పారు గతంలో కొ ప్రమాదంగా వున్న వ్యక్తి వెనక్కు వెళ్లడంవల్ల ఇప్పుడు బజీలన్ సుల్తాన్ బాబాకో కంపెనీ లిమిటెడ్ కో ప్రమోటర్‌గా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్లతో భాగస్వామిగా ఉండటానికి ముందుకు వచ్చిందని శ్రీ బసిరెడ్డి చెప్పారు

ఈ కర్మాగార నిర్మాణ కార్యక్రమం వచ్చే నెలలో ప్రారంభమై 1977 అంతానికి పూర్తి కాగలదని భావిస్తున్నట్లు తెలిపారు.

శ్రీ వేమూరి, శ్రీకృష్ణ ఇచ్చిన ప్రశ్నకు సమాధానమిస్తూ అందుకు అవసరమైన 150 ఎకరాల భూమిని సేకరించడం పూర్తయిందని అన్నారు. పూడ్చివేయడంకు చెరువు ప్యాక్టరీకి సేకరించినందున దానికిగల పాత్యే భూమికి గుంటూరు నాదరమండి వీరు సరవరా చేయాలన్న శ్రీకృష్ణ డిమాండ్‌ను పరిశీలిస్తామని మంత్రి చెప్పారు.

పాంకేతిక సహకార ఒప్పందం కుదరకుండా కాన్యాంపల్ల కర్మాగార నిర్మాణ వ్యయం అదిలో అంతకా పేసిన రు. 11 కోట్ల నుండి రు. 23 కోట్లకు పెరిగిందని శ్రీ బసిరెడ్డి చెప్పారు.

ఒక రంగానికి సంబంధించిన కొన్ని కొలతలపై తర్క జరుగుతుందని ఈ కర్మాగారాన్ని సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయటానికి ప్రయత్నిస్తున్నామని శ్రీ పంతా సత్యనారాయణ ప్రశ్నకు జవాబుగా శ్రీ బసిరెడ్డి చెప్పారు.

శ్రీమన్ మోహన్‌దాస్ మృతి

మధ్యప్రదేశ్ పారిశ్రామిక శాఖ డిప్యూటీ మంత్రి

జబల్‌పూర్, ఫిబ్రవరి 4

మధ్యప్రదేశ్ పారిశ్రామికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మన్ మోహన్‌దాస్ నేటి తెల్లవారు జామున గుండె ఆగి కన్నుమూశారు. 4.08 ఆయన కోలాపికి సంబంధించిన జ్ఞాపకాలతో తనువు చాలించారు.

అయనకు భార్య, కుమార్తె, ముగ్గురు కుమారులు, ఒక కొడుకు వున్నారు.

అయన భౌతికకాయాన్ని ప్రజల దర్శనానికి వీలుగా అయన స్వస్థలంలో వుంచబడుతుంది.

ఉదయం 11 గంటలకు అయన భౌతిక కాయం ఊరేగింపు జరిగిన తర్వాత, శాస్త్రీయ పద్ధతిలో అంత్యక్రియలు జరుగుతాయి.

గత వారం రోజులుగా అయన అనారోగ్యంగా వున్నందువల్ల, ప్రతిపక్ష నాయకుడు శ్రీ యస్. డి. శర్మ అసెంబ్లీలో అయనను పరామర్శించి, సమయం కేటాయించారు.

అంత్యక్రియలు

ఎటి మధ్యాహ్నం అయన భౌతికకాయానికి అంత్యక్రియలు జరిపారు.

వార్తాపత్రికల నివేదిక త్వరలో పార్లమెంటుకు సమర్పణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

వార్తాపత్రికల ఆర్థిక వ్యవహారాలను పరిశీలించడానికి నియమించిన వార్తాపత్రికల నిర్ధారణకమిటీ నివేదికను తన్నే సమావేశంలో పార్లమెంటుకు సమర్పించడం జరుగుతుందని రేడియో, సమాచార శాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడిక్కడ ప్రెస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులతో ముచ్చటిస్తూ తెలిపారు.

ఆ నివేదిక ఆటే పత్రికలకు అందిందన్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశం కొత్త ప్రెస్ బిల్లు ఏర్పాటుకు ఉద్దేశించిన బిల్లును ప్రభుత్వం త్రిసభా సంఘానికి సమర్పిస్తుందని అయన తెలిపారు.

కలకత్తాలో విద్యార్థుల సమ్మె

కలకత్తా, ఫిబ్రవరి 4

కలకత్తాలోని మూడు యూనివర్సిటీలకు చెందిన మొత్తం విద్యార్థులు నేడు పూర్తిగా సమ్మెచేశారు.

ప్రైవేటు నేటి బస్సులను దుకుమూగా ప్రైవేట్ చేస్తున్నందుకు నిరసనగా ఛాత్ర పరిషత్ (కాంగ్రెస్ ఆధ్వర్యంలోని) పిలుపు మేరకు సమ్మె చేయడంతో యూనివర్సిటీలకు అధికారు మూసివేశారు.

నిన్న ఒక ప్రైవేట్ బస్సు ప్రైవేటు దుకుమగా అందిని నడిపిన కారణంగా ప్రమాదవశాత్తు ఒక కాలేజీ విద్యార్థిని బస్సుకిందపడి మరణించింది.

మొత్తం 2,96,045 వ్యవసాయ కార్మిక సభ్యత్వం

పార్టీ మహాసభ గౌరవార్థం ఆంధ్రప్రదేశ్‌లో చేర్పింపు

శంకరపేట్, ఫిబ్రవరి 4

భారత కమ్యూనిస్టుపార్టీ 10 వ మహాసభ గౌరవార్థం రాష్ట్రంలో మొత్తం 2,96,045 వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం చేర్పించడమైంది

ఈ సందర్భంగా కోటామమంది 48715 మందిని సభ్యులుగాచేర్పించిన కృష్ణగోదావరి జిల్లాకు సవరమ బహుమతి, 35 వేల సభ్యత్వాన్ని చేర్పించిన అన్నం జిల్లాకు ద్వితీయ బహుమతి అందజేయబడింది.

అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కట్టముత్తి ఈ నెల ఒకటవ తేదీ పార్టీ మహాసభలో యీ బహుమతులను అందజేశారు

3,155 మంది సభ్యులను చేర్పించి ప్రథమ స్థానాన్ని ఆక్రమించిన సువ్వ గ్రామానికి 4 వేల మంది సభ్యులను చేర్పించి ద్వితీయ స్థానాన్ని ఆక్రమించిన పాకలగ్రామానికి, వెనకబడిన జిల్లాఅయిన కోటాను, పూర్తిచేసిందుకుగాను విశాఖపట్నం జిల్లాకు ప్రత్యేక బహుమతులను అందజేశారు

తమ్మిన గోదావరిజిల్లా అధ్యక్షుడు శ్రీ యానతిరాజా సుబ్బరాజు, అమ్మంజిల్లా అధ్యక్షుడు శ్రీ వి. రాజేశ్వరరావు విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు శ్రీ గోవిందరెడ్డి సువ్వ గ్రామం తరపున శ్రీ రేపల్లిగిరిరావు, పాకల గ్రామం తరపున శ్రీ దాసరి కొట్టయ్యగారు ఈ బహుమతులను స్వీకరించారు.

సోవియట్ నాయకత్వంలో మార్పుల సమస్యలేదు

పరిశ్రమల మంత్రి గోల్డిన్ స్పష్టీకరణ

కలకత్తా, ఫిబ్రవరి 4

సోవియట్ నాయకత్వంలో మార్పు జరిగే సమస్య లేదని సోవియట్ భారీ పరిశ్రమల మంత్రి యన్. వి. గోల్డిన్ తెలిపారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్ ఆరోగ్య పరిస్థితి బాగావేవుంది అని విన్న విలాయ్‌లో పత్రికల వారికి అయన చెప్పారు.

బ్రెజ్నెవ్ అస్వస్థులుగావున్న దృష్ట్యా సోవియట్ నాయకత్వంలో మార్పు అని వార్తాలు అని ఏప్రిల్ దేశాల పత్రికలలో వచ్చిన వార్తలనుగురించి ప్రస్తావించగా, "మీరు సోవియట్ పత్రికలకూడా తదనంతరి, బ్రెజ్నెవ్ ప్రకటనలు, సందేశాలు తరచుగా సోవియట్ పత్రికలలో వస్తున్నాయి కదా నిరాగ్ ఉన్నం ఫ్యాక్టరీలో ప్రసంగంలో కిల్లా పెద్దదైన కాన్పువర్షన్ ప్రారంభోత్సవ సందర్భంగా బ్రెజ్నెవ్ సందేశం పంపారు అని గోలిన్ అన్నారు.

విలాయ్ ఇంజినీర్స్, సాంకేతికవేత్తల పై పుణ్యతను ప్రశంసిస్తూ, ఈ ఫ్యాక్టరీనుండి సకాలపు సోవియట్ సాంకేతిక నిపుణులను ఉపసంహరించడం జరిగిందన్నారు శేషం 13 మంది సోవియట్ సాంకేతిక వేత్తలు మాత్రమే విలాయ్‌లో సహకారాల్లో పనిచేస్తున్నారని అయన తెలిపారు.

నదీ మార్గాన్ని మళ్ళించిన భూకంపం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

ఇటీవల హిమాచలప్రదేశ్‌లో సంభవించిన భూకంపం సూరంగా ఆ ప్రాంతంలోని నదీమార్గం పక్కకు మళ్ళించబడింది. ఒక చిన్న సరస్సు ఏర్పడింది. ఒక పెద్ద పర్వతం నదానికి నీటిని దారింది

రూర్కీ యూనివర్సిటీలోని భూగర్భ శాస్త్రవేత్త పై విషయం తెలిపారు.

విశాలాంధ్ర

1975 ఫిబ్రవరి 5 బుధవారం

శుష్కప్రియాలు - శూన్యహస్తాలు

త్రాము తీసుకొంటున్న చర్యలవల్ల ఆహార ధాన్యాల ధరలు త్వరలో తగ్గనున్నట్లు రాష్ట్రశాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మరోసారి ఆశాభావం వ్యక్తం చేశారు. వరి పంట దిగుబడి 86 లక్షల టన్నులున్నా ఈ ఏడాది రాష్ట్రంలో యింతకు ముందెన్నడూ లేనంతగా బియ్యం ధరలు పెరగడ మెందుకన్నదానికి యిస్తున్న సమాధానాన్నే గవర్నర్ ప్రసంగానికి అభినందనలు తెలిపే తీర్మానంపై శాసన సభలో చర్చకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి పునశ్చరణ చేశారు.

గవర్నర్ ప్రసంగంలోనే ఈ అంశంపై చెప్పింది అవాస్తవంకాగా, ముఖ్యమంత్రి సమాధానం మరింత హాస్యాస్పదంగా వుంది మార్కెట్లోకి ధాన్యం రాకుండా నిల్వలు పేరబెట్టి, ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న భూస్వాములను, మిల్లర్లను ఉద్దేశించి ముఖ్యమంత్రి చేసిన బెదిరింపులు కూడా కొత్తకావు మొదటి పంట వచ్చినప్పటినుండి చేస్తూ వచ్చిన బెదిరింపులు, తీసుకున్నట్లు చెప్పబడుతున్న తీవ్రచర్యల వల్ల ఏమాత్రం ఫలితం వచ్చిందో ముఖ్యమంత్రి తెలియచెప్తే బాగుండేది. సరిగా అదే ఆయన చేయనిది; చేయలేనిది.

ప్రణాళికా కార్యక్రమాలకు వనర్ల సేకరణ విషయంలో కూడా ముఖ్యమంత్రి చెప్పింది ప్రణాళికా సంఘం సూచనలకు గాని, రాజ్ కమిటీ సిఫారసులకు గాని పూర్తి విరుద్ధంగా వుంది. పైగా వారి సూచనలకు భిన్నంగా మాగాణి పన్నులు, వాణిజ్య పంటలపై సుంకాలు విధించడం లాంటి పాత అశాస్త్రీయ పద్ధతుల్లోనే తమ ప్రభుత్వం అదనపు వనర్ల సమీకరణ చేయడం గొప్పగా చెప్పుకోడం మరీ విడ్డూరంగా వుంది. వ్యవసాయ రంగంలో కొత్తగా తలెత్తిన ధాన్యా వర్గాలను పదిలపెట్టి, విచక్షణా రహితంగా అందరినీ ఒకే గాటగట్టి పన్నులు వేయడం మాత్రమే తన హయాంలో సాధించిన విజయాలలో ఒకటని ముఖ్యమంత్రి ఆత్మసంతృప్తి వ్యక్తం చేయడం కన్న హాస్యాస్పదమైన విషయం మరొకటి వుండదు

ఇక నీటి పారుదల ప్రాజెక్టులు, విద్యుత్ పథకాలు. పారిశ్రామికీకరణ గురించి ముఖ్యమంత్రి ప్రసంగంలో కొత్త అంశాలేమీ లేవు అన్నిటికీ కేంద్రంనుండి అధికంగా సహాయం అభిస్తుందనే అలవాటైన ఆశాభావం వ్యక్తంచేయడం తప్ప నిర్దిష్టంగా ఏదీ చెప్పకపోవడం కూడా పాత పిక్కియే.

గవర్నర్ ప్రసంగం, శాసనసభచర్చకు ముఖ్యమంత్రి సమాధానం-రెండూ ప్రభుత్వ విధానాల బండారాన్ని, శుష్కప్రియాలు.శూన్యహస్తాల వైఖరిని చక్కగా వ్యక్తం చేశాయి. యింతకన్న ఆ రెంటికీ అదనపు ప్రయోజనం లేదు.

పునరావాస కార్యక్రమాలు

దక్షిణాదిరాష్ట్రాలపథకాలపై భాడిల్కర్ హర్షం

మైసూరు, ఫిబ్రవరి 3

శ్రీలంక నుండి వచ్చిన కాందిశీకులకు దక్షిణాదిరాష్ట్రాలురూపొందించిన పునరావాస పథకాలపట్ల కేంద్ర సహాయ, పునరావాస శాఖామంత్రి శ్రీ ఆర్. కె భాడిల్కర్ హర్షం వెలిబుచ్చారు

దక్షిణప్రాంత పునరావాస కమిషనర్లు కార్యాలయం సమావేశాన్ని ప్రారంభిస్తూ 4,000 హెక్టార్లలో రబ్బరు తోటలను పాడి పథకాన్ని కాఫీకుల కొరకు కర్నాటక ప్రభుత్వం రూపొందిస్తున్నదని ఆయన తెలిపారు

విలాంబర్ ప్రాంతంలోనూ కన్నన్ దేవన్ హిల్స్‌లోనూ స్వాధీనం చేసుకున్న ఆంధ్రా ప్రాంతంలో తోటల పెంపకం పథకాన్ని కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు

శ్రీలంకనుండి వచ్చే కాందిశీకులకు కన్యాకుమారి జిల్లాలో మరో 800 హెక్టార్లు అన్నామలై, కొల్లిహిల్స్‌లో 800 హెక్టార్లలో తోటల పెంపకానికి తమిళనాడు ప్రభుత్వం యిచ్చినట్లే పథకం రూపొందించిందని ఆయన అన్నారు.

కాందిశీకులకు వెల్లూరు,చిత్తూరు జిల్లాలలో వ్యవసాయపు భూములను పేకటించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నాడు.

తమిళనాడు యింతవరకు 37 000 కుటుంబాలకు, ఆంధ్రప్రదేశ్ 12750 కుటుంబాలకు, కర్నాటక 9900 కుటుంబాలకు ఆశ్రయమిచ్చాయని ఇంకా యింతవరకాలను రూపొందిస్తున్నాయని ఆయన అన్నారు.

పాక్ జలసంధిలో నూనె నిక్షేపాలు

సోవియట్ నిపుణుల అన్వేషణ

కొలంబో, ఫిబ్రవరి 3

శ్రీలంక తీరప్రాంతానికి వాయవ్యంలో గల పాక్ జలసంధిలో దొంబాయి హైలో లభించినటువంటి నాణ్యమైన నూనె నిక్షేపాలను సోవియట్ నిపుణులు కనుగొన్నారు.

ఈ విషయాన్ని శ్రీలంకప్రభుత్వ పెట్రోలియం కార్పొరేషన్ ఛైర్మన్ ఇ. ఆర్. యస్. ఆర్. కులూరస్వామి తెలియజేశారు

ఈ నిల్వలు కనీసం 20 కోట్ల టన్నుల వరకు వుంటాయని, ప్రస్తుత స్థాయిలో మాదిరిగా పాలిస్తే 20 లక్షల టన్నుల ముడి నూనె అవసరం ప్రకారం లెక్కగట్టినట్లయితే యిది శ్రీలంకకుదాదాపు 100 సంవత్సరాల వరకు సరిపోతాయని ఆయన అన్నారు.

జ్యూడిషియల్ కస్టడీలో ఇమాం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

నిన్న మీసా క్రింద అరెస్టు చేయబడిన జామ్మూకశ్మీరుఇమాంనువేరుమెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా ఫిబ్రవరి 14 వరకు కస్టడీలో వుంచడానికి ఉత్తర్వు యిచ్చారు.

నిన్న జామ్మూ కశ్మీరు ప్రాంతంలో జరిగిన అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రు 5000 చొప్పున, గాయపడ్డ వారికి రు. 1000 చొప్పున ఎక్స్‌గ్రేషియాను హోం మంత్రిత్వశాఖ ప్రకటించిందని చీఫ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ శ్రీ రాధారమన్ వేరు యిక్కడ వెల్లడించారు.

ముస్లిం ప్రముఖుల ప్రకటన

నిన్న జామ్మూకశ్మీరుప్రాంతంలో జరిగిన అల్లర్లపై విస్తృతక విచారణ జరిపించాలని ఢిల్లీకి వెళ్లిన 14 మంది ముస్లిం ప్రముఖులు ఒక ప్రకటనచేశారు.

గత కొద్దివారాలుగా ఇమాం రెట్టగొట్టే ఉపన్యాసాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తగు చర్య తీసుకోలేదని వారు విచారం వ్యక్తంచేశారు.

ఈ ప్రకటనపై సంతకం చేసినవారిలో మాజీమంత్రి యూనస్ సలీం, అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ శ్రీ ఇద్రుద్దీన్ ఖాన్నీ వున్నారు.

కృష్ణాజిల్లా రైతులకు ఎరువుల పంపిణీ

వ్యవసాయశాఖ ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 3

వ్యవసాయశాఖ డిపోలలో గల ఎరువులను యింక నుండి ఎన్నికచేసిన సహకార సంఘాలద్వారాకూడాపంపిణీచేయటం జరుగుతుందని, కృష్ణాజిల్లారైతులు వీటిని ఫిబ్రవరి 15 లోగా తమ తమ సహకార సంఘాలు, వ్యవసాయశాఖ డిపోలద్వారా పొందవచ్చునని మచిలీపట్నం వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ అమ్మిరాజు యిక్కడ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

ప్రణాళికా పెట్టుబడుల హెచ్చింపు

న్యూఢిల్లీ, జనవరి 3

ప్రణాళికా సంఘం 16 రాష్ట్రాలకు 1975-76 వార్షిక ప్రణాళిక పెట్టుబడులను, గత సంవత్సరం ఆమోదించిన పెట్టుబడుల కన్నా మొత్తం రు 370 కోట్లు అధికం చేస్తూ తుదిరూపం ఇచ్చింది.

ప్రస్తుతం సంవత్సరం స్థాయిలోనే రాష్ట్రాలకు కేంద్ర సహాయం 1975-76 లో వుంటుంది. ఈ రాష్ట్రాలు ప్రణాళికకు బడ్జెట్‌యేతర వనరులను ప్రణాళికసంఘం అనుమతి పొందినట్లయితే వాటి ద్వారా సమకూర్చుకోవలసి వుంటుంది

మహారాష్ట్రకు రు. 75 కోట్లు, మధ్యప్రదేశ్‌కు రు 63 కోట్లు, పంజాబుకు రు 56 కోట్లు ఎక్కువగా పెంచడానికి ప్రణాళిక సంఘం అంగీకరించింది. మహారాష్ట్రకు పెంచిన పెట్టుబడుల్లో రాష్ట్ర ప్రభుత్వ ఉపాధి గ్యారంటీ పథకం కూడా ఇమిడివుంది.

వచ్చే సంవత్సరం కొత్త పన్నుల ప్రతిపాదనలు లేని పంజాబ్‌కు పెద్ద మొత్తంలో ప్రణాళిక పెట్టుబడులుంటాయి

ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, హిమాచల్‌ప్రదేశ్, మణిపూర్‌తో సహా మిగతా అన్ని రాష్ట్రాలు పెట్టుబడులను ప్రణాళిక సంఘం ఆమోదించింది.

ఫిబ్రవరి 5 న ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రితో ప్రణాళిక సంఘం తర్చలు జరుపుతుంది.

కర్నాటక, హిమాచల్‌ప్రదేశ్, మణిపూర్‌తో ప్రణాళిక సంఘం ఇంతకుముందే తర్చలు జరిపింది. అయితే యింకా తుది రూపం ఇవ్వాల్సి వుంది.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి తుది చేటాయింపులు యింకా నిర్ణయం కాలేదు. అయితే దాదాపు రు. 160 కోట్లు వుంటాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సూచన ప్రాయంగా తెలపడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, గుజరాత్‌కు పెన్షనుల రు. 28 కోట్లనుండి రు. 33 కోట్ల వరకు, హరియానా, బీహారు, కేరళ, ఒరిస్సాలకు రు. 11 కోట్ల నుండి రు. 15 కోట్లవరకు వుంటుంది.

రెండు లేక మూడు రాష్ట్రాల్లో వనరుల కొరత, ప్రత్యేక అవసరాలవల్ల కేంద్రం అదనంగా కొంత సహాయాన్ని ఇవ్వడానికి ప్రణాళికసంఘం అంగీకరించిందని సూచన ప్రాయంగా తెలుస్తుంది.

వర్ధమానదేశాల బాధ్యత

జగ్‌జీవన్‌రామ్ ప్రసంగం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3

ఆహార ఉత్పత్తిని అధికం చేయటం అభివృద్ధి చెందుతున్నదేశాల ప్రాథమిక బాధ్యత అని వ్యవసాయ శాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ నిన్న ఢిల్లీలో జరిగిన "ప్రపంచ ఆహార సంక్షోభం", అనే అంశంపై ప్రసంగిస్తూ అన్నారు

ఇందుకు సాధ్యమైనంత త్వరలో ఆంతవరకు పాగుచేయని భూములను, నీరు, శ్రమశక్తిని పూర్తి మేరకు ఎక్కువగా వినియోగించుకోవాలని ఆయన అన్నారు.

ఈ దేశాలకు వనరులు అందచేస్తే హర్షిస్తామని, అయితే సహాయం కొరకు వేచి చూడడం అర్థంలేనిదనీ అభివృద్ధి అయన అన్నారు.

నీరు,గంగా, బ్రహ్మపుత్ర మైదానాలలో ఆహార ఉత్పత్తి అవకాశాలు హెచ్చుగా వున్నాయని ఆయన అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి సంబన్న దేశాల సహాయంతో పాటు, పొరుగుదేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్, నేపాల్, భూటాన్‌ల సమన్వయం అవసరమని ఆయన అన్నారు.

హరిజనులకు కోల్పోయిన భూములు

కొల్లాపూర్, ఫిబ్రవరి 3

జిల్లాలో బడా రైతులవద్ద శాశ్వతపెట్టిగానీ, బాకీపడిగానీ భూములను కోల్పోయిన హరిజనులలో 21 మందికి తిరిగి భూములను యిస్తానంటం జరిగిందని జిల్లా కలెక్టర్ శ్రీ కళాకాంత్ నిన్న యిక్కడ వెల్లడించారు

ఇతర హరిజనులుకూడా భూములను పొందగలరని అభిప్రాయం వ్యక్తం చేస్తూ యిందుకు భూస్వాములతో సంప్రతింపులు జరుగుతున్నాయని ఆయన అన్నారు

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ మొత్తం

హైదరాబాద్, ఫిబ్రవరి 3

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ మొత్తాన్ని కేంద్రం పట్టి రిటు పెంచాలని ఐ. యన్ టి యు సి తమిళనాడు రాష్ట్ర కార్యవర్గం నేడొక తీర్మానంలో కోరింది.

త్వరలో ఆహార ధాన్యాల ధరలు తగ్గుదల

ముఖ్యమంత్రి ఆశాభావం

హైదరాబాద్, జనవరి 3

ప్రభుత్వం తీసుకుంటున్న తీవ్రచర్యలు రైతులు, మిల్లర్లు తమవద్దనున్న నిల్వలను ప్రకటించేటట్లు చేయడంలాంటి చర్యలవల్ల వచ్చే 15,20 రోజుల్లో ధరలు తగ్గుతాయని ఆశిస్తున్నామని నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అన్నారు.

వచ్చే విద్యాసంవత్సరంనుండి హైదరాబాద్‌లో కేంద్ర విశ్వవిద్యాలయంతో సహా వరంగల్‌లో కాకతీయ విశ్వవిద్యాలయం, గుంటూరులో నాగార్జున విశ్వవిద్యాలయం నడిచేయడం ప్రారంభిస్తాయని తెలిపారు

గవర్నర్ ప్రసంగానికి అభినందన తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ఆయన సమాధానం చెప్పారు

మాగాణి పంటపై అదనపు పన్నుల విధింపుకు సంబంధించి జారీ చేసిన అర్డినెన్సును ఆయన సమర్థిస్తూ, ప్రణాళిక సంఘం ఆదేశాల మేరకు వనరుల సమీకరణకై ఈ నిర్ణయం తీసుకోబడిందని తెల్పారు.

ప్రణాళిక సంఘం వ్యవసాయ ఆదాయపు పన్ను విధించాలని కోరిందని, అందుకు కూడా అంగీకరించక పోతే పన్నులు అన్న భూములకు నామమాత్రంగా పన్ను పెంచటకు ఈ అర్డినెన్సులు జారీ చేయబడ్డాయని, ఈ చర్యను రైతులు హర్షిస్తారని అన్నారు.

మొత్తం వేతనాన్ని ప్రభుత్వం చేపట్టాలనే డిమాండును ఆయన వ్యతిరేకిస్తూ, మొత్తం ఉత్పత్తిని ప్రభుత్వం సేకరించడం ప్రారంభిస్తే మొత్తం పంపిణీని ప్రభుత్వం నిర్వహించాల్సి వస్తుందని అన్నారు.

పెద్దరైతులు, మిల్లర్లు పెద్ద మొత్తాల్లో దొంగనిల్వలు చేస్తున్నారన్న విషయం ప్రభుత్వానికి తెలుసునని, వారివద్దనున్న నిల్వలను ప్రకటించేటట్లు నిర్బంధించేందుకు అవసరమైన అధికారాలను కేంద్రం నుండి తీసుకోవడం జరిగిందని తెలిపారు.

నెలకు 30 వేల టన్నుల పామాయిల్ దిగుమతి డిపోలద్వారా పంపిణీ చేస్తుందని, ఇందువల్ల కూడా రైతులు, మిల్లర్లు తమ వద్దనున్న నిల్వలను మార్కెట్‌లోకి తేవడం జరుగుతుందని అన్నారు.

రాజధానిఅభివృద్ధికై చర్యలు

ఇంకనగరాల అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రస్తావించి, చాలా కాలం నుండి పాత నగరాన్ని అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యం జరిగిందని, పట్టణ పథకం క్రింద ఇంకనగరాల అభివృద్ధికి ఈ సంవత్సరం కేటాయించిన కోటి రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడతాయని, హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు ఈ కార్యక్రమాలు అమలు పరచాలని కోరడంకూడా జరిగిందని తెలిపారు

ఇటీవలనే రాష్ట్రపతి ఆమోదం లభించడంచేత ఏటి దేవనపేంటు అథారిటీ కమిటీని త్వరలో ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు.

పట్టణ పథకం క్రింద కోస్తా ఆంధ్ర ప్రాంతానికి తక్కువ విధులు కేటాయించబడ్డాయనే విమర్శను ప్రస్తావిస్తూ ఆ ప్రాంతంలోని వెనుకబడిన ప్రాంతాల్లో వచ్చే సంవత్సరం పథకాలు అమలుపరచబడతాయని తెలిపారు.

విజయవాడలో అసువత్రి

ప్రభుత్వం విజయవాడలో ఒక అసువత్రిని నిర్మించి, దానికి కీ॥శే॥ కాశాని వెంకట్రత్నం పేరుపెట్టాలని నిర్ణయించిందని తెలిపారు.

ఈ అసువత్రి నిర్మాణానికి ఎర్పడిన పౌరసంఘాన్ని రు. 25 లక్షలు విరాళాలు వసూలు చేయమని కోరినట్లు తెలియచేశారు.

ప్రజల నుండి పెద్ద మొత్తంలో విరాళాలు లభించేటట్లయితే పూర్తి పదుపాయాలతో అసువత్రిని ప్రభుత్వం నిర్మిస్తుందని హామీ యిచ్చారు.

నదీ జలాల వివాదం

కృష్ణానదీ జలాల వివాదం పరిష్కారమయ్యేంతవరకు, గోదావరి నదీ జలాల వివాదం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగదని కేంద్రానికి తెల్పామని అన్నారు.

రాష్ట్రప్రజలప్రయోజనాలు దెబ్బతినకుండా ప్రభుత్వం ఈవిషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకొంటుందని ఆయన హామీ ఇచ్చారు

గోదావరి నదీజలాలను నీళ్ళు ఉక్కు ఫ్యాక్టరీకి ఇచ్చే ప్రయత్నం జరుగుతున్నదని తెలిపారు.

ముఖ్యమంత్రి సమాధానం తరువాత ప్రతిపక్షాల సవరణల త్రోసివుచ్చి తీర్మానాన్ని సభ ఆమోదించింది.

పశ్చిమాసియాపై జెనీవా సమావేశం

గ్రోమికో విజ్ఞప్తి

కైరో, ఫిబ్రవరి 3

పశ్చిమాసియా సమస్యపై త్వరలోనే జెనీవా సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సోవియట్ విదేశాంగమంత్రి ఆండ్రీ గ్రోమికో నేడు యిక్కడ అన్నారు.

పశ్చిమాసియా సమస్యపైనూ, ద్వితీయ సమస్యలపైన తర్చలు జరపడానికి అయన సమాయత్తమనుండి యిక్కడకువచ్చాడు.

ఈ ప్రాంతంలో సుస్థిర శాంతికి ఏకైక మార్గం 1967 యుద్ధంలో ఇజ్రాయిల్ ఆక్రమించిన ఆక్రమిత అరబ్ భూభాగాల నుండి పై దాడులగడం, పాలస్తీనా వజలకు స్వయం నిర్ణయాధికారం యివ్వడం అని సోవియట్ పై అని వివరిస్తూ తెలిపారు.

బెదరింపులకు పాక్ స్పందించాలి

జపాన్ పత్రికకు ప్రధాని ఇంటర్వ్యూ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

భారతదేశం పాకిస్తాన్‌ను ఎన్నడూ బెదిరించలేదనీ, అందుచేత భారతదేశాన్ని బెదిరించే ఉద్దేశాలను పాకిస్తాన్ విడిచిపెట్టాలనీ భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఎట్టి అవసరాలూ లేకుండానే పాకిస్తాన్ భారత్ చేసిన శాంతియుత అణు ప్రయోగాల విషయంలో ఏవేవో ప్రకటనలు చేస్తోందనీ, అదే సమయంలో చైనా చేసిన అణుబాంబు ప్రయోగాలకు పాకిస్తాన్ స్వాగతం యిస్తోందనీ అమె తెలిపారు.

ఈ ప్రాంతంలో మేం అణ్వస్త్ర పోటీ ప్రారంభించలేదు, మాకు అణ్వస్త్రాలతయారు చేసే కార్యక్రమమూ లేదని అమె తెలిపారు. మేం శాంతియుత ప్రయోజనాల దృష్ట్యానే ప్రయోగం జరిపాము పాకిస్తాన్‌కు తదితర అన్ని దేశాలకు తెలియజేశాం. శాంతియుత కార్యక్రమాలకు అణుశక్తిని ఎలా వినియోగించడం మాత్రమే మా కార్యక్రమం. అందువల్ల భారత్‌ను బెదిరించాలని ఉద్దేశాలకు స్వస్తి చెప్పవలసిందిగా మేం కోరదలచుకున్నాం. మేం దానిని ఏ విధంగాను బెదిరించం" అని ప్రధాని ఆ ప్రకటనలో తెలియజేశారు.

అజ్ఞాతనాగాల పట్టివేత

కోహిమా ఫిబ్రవరి 4

ఫిదా పెట్టున్న ముగ్గురు అజ్ఞాత నాగాలను హోహోక్‌చుంగ్ సమీపంలో విన్న భద్రతాదళాలు పట్టివేసినట్లు నేడిక్కడ అధికార వర్గాలు తెలిపాయి.

దీనితో చైనాపెట్టా పట్టుబడ్డ నాగాల సంఖ్య 110 కి పెరిగిందని ఆ వర్గాలు తెలిపాయి.

పరిహద్దులో సహకార కార్యకలాపాలు 24 గంటలు జరుగుతున్నట్లు ఈ వర్గాలు పేర్కొన్నాయి.

భూమి ఉష్ణోగ్రత తగ్గుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

గత 30 సంవత్సరాల్లోను భూమి ఉష్ణోగ్రత ½ డిగ్రీ పడిపోయింది. ఈ ఉష్ణోగ్రత తగ్గుదల ప్రభావం భారతదేశంలో వర్షపాతంపై పడవచ్చును.

భూమి అంతటా ఏర్పడిన యీ తగ్గుదలవల్ల వర్షాకాలంలో వర్షపాతం ఎక్కువ అవుతుందా, లేక తగ్గుతుందా అనే అంశంపై వాతావరణ పరిశోధనాలు అధ్యయనం చేస్తోందని అన్నదర్శిలిపరిశీలిస్తోంది. వాతావరణ శాస్త్రజ్ఞుడు డిప్యూటీ డైరెక్టరు జనరల్ డాక్టర్. వైసీ రావు చెప్పారు.

కాశ్మీరు మీదుగా 40 డిగ్రీల ఉత్తరంగా పోయే రేఖాంశంలో ఉపరితల వాతావరణం తల్లకిందులవుతే, ఈ విధంగా తల్లకిందవడం వల్ల, దక్షిణప్రాంతంలోని రేఖాంశంపై వాతావరణంపై ప్రభావం పడుతుందనీ అయన చెప్పారు.

భారత వాతావరణ పరిశోధనసంస్థ అధ్యక్షులుగా డాక్టర్ రావు గత వారం ఎన్నికైన సందర్భంగా చెప్పారు. 1880 నుండి 1940 వరకు భూమిఉష్ణోగ్రత పెరుగుతూ వచ్చిందనీ అయన చెప్పారు. అప్పటినుండి తీవ్రస్థాయి పడిపోతోందని అయన తెలిపారు.

పోలీసుల గాలింపు

యస్. డి శర్మ యింట్లో బాంబులు వుంచినవారికై

భోపాల్, ఫిబ్రవరి 3

కేంద్ర కమ్యూనికేషన్లు మంత్రి శ్రీ శంకర్ దయాళ్‌శర్మ నివాసాన్ని గత రాత్రి 11 గంటలకు సందర్శించి బాంబులు వుంచిన నలుగురు వ్యక్తులకోసం గాలింపులు చేస్తున్నట్లు పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ హెచ్. యం. జోషి చెప్పారు.

మంత్రి నివాసస్థానికి వచ్చిన వారిని రాత్రి అయినందున చొరబాటు గుర్తించలేదని, అయన అన్నారు.

మధ్యప్రదేశ్‌లో బస్సుటిస్తున్న శ్రీ శర్మ నేటి సాయంత్రం 6 గంటలకు యిక్కడకు రావలసి వుంది. అయితే రాత్రి 7½ గంటలకు కూడా యిక్కడకు రాలేదు.

ఈ భవనాన్ని పోలీసు, సి ఐ. డి. అధికారులు తనిఖీచేసి అవసరమైన రక్షణ ఏర్పాట్లు చేశారు.

చొరబాటుకోసహకారాంతమంది వ్యక్తులను పోలీసులు విచారిస్తున్నారు

సోవియట్ వ్యోమగాముల నూతన రికార్డు

మాస్కో, ఫిబ్రవరి 3

24 రోజులకు పైగా అంతరిక్షంలో పర్యటిస్తూ సోవియట్ ప్రయోగించినశాల్యూట్ 4 వ్యోమగాములు మానవ రికార్డును సృష్టించారు.

గతంలో మూడిపోయిన సోయుజ్ - 11 వ్యోమగాములు 24 రోజులు పర్యటించి రికార్డును నెలకొల్పిన విషయం పాఠకులకు విదితమే.

అనవరం 11వ తేదీనుండి ఇద్దరు వ్యోమగాములు అలెక్సి గుబారేవ్, జార్జి గ్రెచ్‌కోలు అంతరిక్షంలో పర్యటిస్తున్నారు.

వీరు క్రిందకు ఎప్పుడు వచ్చేది తెలియరాలేదు.

పాక్‌కు అమెరికా ఆయుధ సరఫరా పునరుద్ధరణపై చర్చలు

కిసింగర్ ధృవీకరణ

వాషింగ్టన్, ఫిబ్రవరి 4

పాకిస్తాన్‌కు అయుధ సరఫరాపై వున్న నిషేధంపై పాక్ ప్రధాని భుట్టోతో జరిపిన చర్చలు జరుగుతుందని అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింగర్ నిన్న ధృవీకరించారు.

వేమన్ ప్రెస్ క్లబ్ సమావేశంలో ప్రశ్నలకు సమాధానమిస్తూ భుట్టో ప్రస్తుత పర్యటన సందర్భంగానే తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని కాదు చెప్పలేనన్నారు.

అయుధాల సరఫరాపై నిషేధం తొలగించే సమస్యను తీవ్రంగా పరిశీలిస్తుందని కిసింగర్ అన్నారు.

అయుధాల సరఫరాపై అమెరికా ఆంక్షలను తొలగించిన పక్షంలో అది సమీపభవిష్యత్తులో తీవ్రంగా దెబ్బతీస్తుందని భారత రాయబారి శ్రీ టి. యన్. కౌల్ అన్నారు.

అమెరికా విదేశాంగ మంత్రి భారత పర్యటనతో భారత్ - అమెరికా సంబంధాలలో సద్భావన పురోగతిని యిది దెబ్బతీయగలదని శ్రీ కౌల్ అన్నారు.

పాక్ అధికారుల వివరణ

పోర్టులో జరిపే తర్పణ సందర్భంగా అదనపు విమానాలు, అయుధాలకు సరిగ్గు చెల్లించేందుకు సిద్ధంగా వున్నామని భుట్టో చెప్పవచ్చునని ఇక్కడి పాక్ అధికారులు చెప్పారు.

పోర్టులో తర్పణ సందర్భంగా అయుధాల సరఫరాకోసం భుట్టో ప్రాధాన్యత విస్తారమని యీ అధికారులు అన్నారు.

కేంద్ర మంత్రికి మెమొరాండం

గుంటూరు రిక్షా కార్మిక వాయకుల చే

గుంటూరు, ఫిబ్రవరి 4

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘురామయ్య చింతలూరిపేట వెళుతూ యక్కడకు వచ్చిన సందర్భంగా పట్టణ రిక్షా, డ్రైవర్స్ అండ్ పుల్లర్స్ యూనియన్ పక్షాన క్రింది అంశాలతో కూడిన మెమొరాండాన్ని సమర్పించింది.

రిక్షా యజమానులు అద్దెలు పెంచినందున కార్మికుల జీవన పరిస్థితి దుర్భరంగా తయారైందనిరిక్షాకార్మికులే చెప్పుకొన్నారని తెలిపారు. రిక్షాను యజమానులు లైసెన్సులు రు. 3 వేలకు తీసుకునే పద్ధతిని తగ్గించాలని, కార్మికుల రిక్షాను పట్టుకుని జరిపే వాహనం, లైసెన్సు గడువు పద్ధతి తక్కువ స్థితిస్థితిచెప్పించాలని ఆ మెమొరాండంలో కోరారు.

ఈ విషయంలో వెంటనే కోర్కెలు చేసుకొని పై కోర్కెలను పరిష్కరించవలసిందిగా యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణరావు, కార్యదర్శి శ్రీ పెద్దులు, కోశాధికారి శ్రీ పైడులు మెమొరాండం సమర్పిస్తూ మంత్రిని కోరారు.

ప్రజలను పెద్దగా ప్రభావితం చేయని జె. పి. ఉద్యమం

ప్రధాని వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

అయప్రకాశ్ నారాయణ ఉద్యమం ప్రజలను పెద్దగా ప్రభావితం చేసిందని జానమనుకోవడంలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

ప్రముఖ ఆసామి దినపత్రిక ఆసామీ యస్‌కు ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో అమె పైవిధంగా అన్నారు.

జయప్రకాశ్ ఉద్యమాన్ని మహాత్మా గాంధీ నాయకత్వాన స్వాతంత్ర్యపోరాటంతో పోల్చడం పూర్తి తప్పనీ, లక్ష్యాలు, పద్ధతులు, చారిత్రక పరిస్థితులు అన్నిట్లోను రెండు ఉద్యమాలమధ్య పూర్తి వ్యత్యాసం ఉన్నదని అమె అన్నారు.

ఆ ఉద్యమం దేనికోసం పనిచేస్తోందో చెప్పడం కష్టం. కానీ అది దేనికి వ్యతిరేకంగా పనిచేస్తోందో సుస్పష్టమేనని ప్రధాని అన్నారు.

అది కాంగ్రెస్‌పార్టీకి, వ్యక్తిగతంగా నాకూ, నేను దేనికోసమైతే పనిచేస్తానో దానికి ఆ ఉద్యమం వ్యతిరేకమని అమె అన్నారు.

"అనేకానేక వ్యతిరేకంగా నినాదాలు వినవస్తున్నాయి. అయితే ఆ ఉద్యమాన్ని జరపదలచేశారో అనేకానేక సమస్యలు చేసినట్లు దర్యాప్తు కమిషన్‌వల్ల విదితమైందనీ అమె అన్నారు.

ప్రధానికి స్వల్పంగా అస్వస్థత

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు స్వల్పంగా అస్వస్థులయ్యారు.

ప్రణాళికా మంత్రిత్వశాఖకు అనుబంధంగా పనిచేస్తున్న పార్లమెంటరీ సంప్రదింపుల కమిటీ సమావేశానికి అమె నేడు అధ్యక్షత వహించలేదు.

జనసంఘ్ సభ్యుని వాకౌట్

ప్రణాళికా సంఘం డిప్యూటీ చైర్మన్ శ్రీ హన్సర్ ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆయన అధ్యక్షత వహించినందుకు విచారకరం జనసంఘ్ సభ్యుడు శ్రీ సుబ్రహ్మణ్యం సమావేశం నుండి వాకౌట్ చేశారు.

"ప్రధాని రాలేని పక్షంలో స్టేట్‌మంత్రి అయిన సమావేశానికి అధ్యక్షత వహించి వుండవలసింది" అని అయన తర్వాత ఒక ప్రకటనలో అన్నారు.

36 వ రాజ్యాంగ సవరణ బిలుకు ఆమోదం

ఉభయ శాసనసభల్లో

హైదరాబాద్, ఫిబ్రవరి 4

సిక్కిం ప్రజల అభీష్టానికి అనుగుణంగా సిక్కిం, భారతదేశాల సహకార సంబంధాలను పటిష్టం చేయడానికి ఉద్దేశించిన 36 వ రాజ్యాంగ సవరణబిలును నేడు శాసనసభ ఉభయ సభలు ధృవీకరించాయి

